"నీలకంఠశాస్త్రిగారి అమ్మాయి లలిత లేచిపోయింది."

కొండ మీద పోడుకి తగిలిన అగ్నిలా అన్నిప్రక్కలా వ్యాపించిందీ మాట–

అగ్రహారానికి దూరంగా వున్న యేటికి పోయే ఆడవాళ్ళకి దారి కడాకు మాట్లాడుకునేందుకు వింత వార్త ఇది–

అగ్రహారంలో బ్రాహ్మణ స్త్రీలంతా నీళ్ళు తెచ్చుకునే బావికి చేరిన ఆడవాళ్ళలో ఈ వార్త పాదరసంలా పరువులెత్తింది.

నీళ్ళకు చేరేరన్న మాటేగాని, వారిలో ఈ విషయం పొంగిన సెలయేటిలా పరవళ్ళు తొక్కుతోంది.

> "మీ ఆచారాల సంకెళ్ళలో, జాతి గోడలలో, జైలు ప్రహరీలా వున్న ఆ అగ్రహారంలో నా జీవితాన్ని సమాధి కట్టుకోలేక తెగించాను!"



# రక్తంలో రంగుకణాలు

సముద్రాల రామానుజాచార్యులు

అగ్నిహోత్రం లాంటి శాస్త్రిగారికి వచ్చిన ఆపదకు టీక. టిప్పణి చెప్పుకోవడం ప్రారంభించేరు ఆడవాళ్ళంతా నూతి గట్టుచుట్టూ చేరి.

"ఎంత పని జరిగింది—శాస్త్రిగారికి ఈ దశలో ఎంత కష్టం వచ్చింది?" వయసు మళ్ళిన ఒకామె సానుభూతిని ప్రకటించింది.

"ఏమిటే శాస్త్రికి వచ్చింది? చేజేతులా చేసుకున్నాడు. ఇల్లుపట్టి ఎన్నాళ్ళయినా పెళ్ళి చేయకుండా, గంగాళంలో పిల్లిలా మూతేశాడు. అదీ తగిన శాస్తి చేసింది. ఎవరు చేసినపాపం వారిని ఒదుల్తుందిటే-" మధ్య వయస్సుగల విధవావిడ తన ఉద్దేశాన్ని ప్రకటించింది.

"అందుకే మా తాతగారు ఆడపిల్లలకి ఎనిమిదేళ్ళు రాకుండా పెళ్ళి చేసేశారట— "అష్ట వర్షా భవేత్కన్యా" అని ఊరికే అన్నారే?" శాస్త్ర పురాణ పాండిత్యంగల అవధానిగారి భార్య అంది.

"ఈ కాలం ఎంతకైనా తెగిస్తుందమ్మా! మా యజమాని ముఖం చూడకుండా యీ గతి పటినా, నట్టిల్లు దాటడం ఎరగనే—మారు మనువులూ, ఈ ప్రేమలూ, అనాచారాలూ తెలియవు - కాలం మండిపోతోంది. కలిగాలం కాదూ!" మనసులో ఆమె వెళ్ళిపోవడం ఆనందంగా వున్నా అసూయపట్టలేని ఓ ఆవిడగారి ఉవాచ యిది.

"ఇంతకీ ఎవరితో లేచిపోయిందంటావు?" సంతులుగారి భార్య అవధానిగారి భార్యనడిగింది.

"మన బడి మేషరు లేడూ — ఈ మధ్య మన పెద్ద మేష్టరుగా వచ్చాడూ - మన చిట్టి అమ్మాయి కొడుకు. కామిగాడి చోట్లో వచ్చాడూ — వాడితో" ఉత్సాహంగా చెప్పింది చేతులూపుకుంటూ.

"ఆ! వాడితోటే-వాడు ఏ జాతివాడో?" మరో మధ్య వయస్కురాలు అడిగింది.

"ఏ జాతి అయితేనేం? బ్రాహ్మడు కాడు. ఆచారవంతుడూ కాడు. ఈ ఊరొచ్చాక, ఈశ్వరాలయంకైనా వెళ్ళిన పాపాన పోలేదువాడు. బడి బటల్లో తిండి కూర్చునేవాడు - బ్రాహ్మణవీధి చూడ లేదు."

'ఈ సంధానం ఎలా జరిగిందంటావు?' మరొకామె అడిగింది.

"ఏమోగాని బడిపక్క ఓ గదితీసుకుని వాడు వండుకునేవాడుట. వీళ్ళ పెరడుకు వాళ్ళిల్లు ఎదురుగదుటే. వాడి దగ్గరనుంచి పుస్తకాలు తెప్పించుకుని చదివేదిట. ఈ మాట మా మనుమరాలు చెప్పింది" రహస్యాన్ని ఛేదించిన ఘనత సోదులమ్మకి దక్కింది.

"ఈ విషయం శాస్త్రి పెళ్ళానికి తెలుసునా?"

"దానికి లోకమే తేలీదు. ఎప్పుడూ వంటింట్లో వంట చేసుకోవడం. వత్తులు నలుపుకుంటూ, మడిగుడ్డతో పెరట్లో ఎగరవడం. తోమిన గిన్నె తోముతూ కడిగిన నేల కడుగుతూ ఉంటుంది. ఆ యింటిలో వానపాములా తిరగడం తప్పితే దానికేం తెలుసు?" వాళ్ళ పక్కింటావిడ విపులీకరించింది.

"ఏమైతేనేం పార్థివానికి ఆరాధన జరగందే అన్నం ముట్టని నీలకంఠానికి. ఈ వృద్ధాప్యంలో కడుపుచిచ్చు పెట్టింది" పెద్దావిడ తన బాధని గుమ్మరించింది.

బారెడు పొద్దెక్కేవరకు చర్చ తారాస్థాయిలో జరిగింది ఇళ్ళకి వెళ్ళాలని లేకపోయినా వెళ్ళక తప్పిందికాదు వారికి.

* * *

నీలకంఠశాస్త్రిగారు ఆవేళ లేచిన దగ్గర నుంచీ పెరడు దాటి గుమ్మంలోకి రాలేదు. ఆవేళ స్నానం, సంధ్యావందనం, పార్థివం ఏమీ దక్కలేదాయనకు — రెండు గావంచాలు రెండు చేతుల్తో పట్టుకుని పెరట్లో పచారు చెయ్యడం, భార్యమీద కేకలెయ్యడం, అలిసిపోయి, ఏ పొదిగటుకో చారబడి నిట్టూర్చడం తప్పితే, దేనిమీదా దృష్టి లేకపోయింది మధ్యలో లేచి కూతురిమీద ద్వేషంతో నిప్పులు కురిసేవారు.

"పాపిష్టిది. నా కడుపున పుట్టి నా వంశమర్యాదని గంగలో కలిపేసింది. దీనికి తర్పణం విడుస్తాను—నాకు పుట్టనే లేదనుకుంటాను....ఎక్కడున్నా దీనిని ఈపాపం విడుస్తుందీ? మంట పెట్టేయనూ!" అని కేకలేసున్నారు.

శాస్త్రిగారి భార్య ఒకటే ఏడుపు తప్ప, మాటలే లేవు.

ఆవేళ వారింట్లో వంట, తిండీ లేకుండా పోయాయి—

నీలకంఠశాస్త్రిగారి తాతగారికి ఆ అగ్రహారం దాన పట్టాగా లభించింది. వారినాడు వచ్చి స్థిరపడి, వేదాధ్యయనం, పురాణ పఠనం చేసుకుంటూ, పొలం కౌలుకిచ్చి బ్రతికేవారు. ఆ వూరికి వారు పెద్ద బుగతలు. శాస్త్రి తండ్రినాడు ఏ పని పాటా చెయ్యకుండా జపం, అధ్యయనంతో గడిచిపోయింది. శాస్త్రిగారికి ఏభయ్యేళ్ళనాటికి, భూములు అన్యాక్రాంతమయ్యాయి. తరువాత ఏదో కొంచెమో, గోప్యం. ఊరివారు పంపితే దినభత్యం గడిచేది. ఏదీ లేకపోతే-పాతకాలం నాటి వస్తువులు అమ్మి తినడం పరిపాటి అయిపోయింది. ఈ మధ్యలో దినభత్యం గడవడమే కష్ట


# PASS PRIVATELY

Hr. Sec., (M P)
Inter (U. P)
(For VIII Std Passed)
B. A., B Com., One/Two Sittings.
(For S.S.L.C. S/Matrics)
M.A., M.Com M.Sc., (Maths)
(for With/Without Qualification)
S S L C., D.Com., (I. M C)
Oral/Postal Classes.
Prospectus Rs 3/-

**Kanchi Educational Institute,**
7, Sardar Patel Road,
Adyar, MADRAS-600 020.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

**తెల్ల వెంట్రుకలు**

మా ఆయుర్వేద వైద్యం జుట్టు తెల్లబడకుండా విరోధిస్తుంది. మరియు తెల్ల వెంట్రుకలను నల్లగా చేస్తుంది. 31/3/81 వరకు ఒక సీసా ఉచితం. ఆ తర్వాత ఒక సీసా ధర రు. 14/– 3 సీసాలు రు. 39/– ఇంగ్లీషులో వెంటనే ఆర్డరు చేయండి.

Oriental Company (B.H. 111)
P.o. Katri Sarai (Gaya)

ఉచితం ఉచితం ఉచితం

**తెల్ల మచ్చలు**

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Address
Samaj Kalyan (R.L. 78)
(P. O) Katri sarai (Gaya)

మయేది. వారి ఇంటి ప్రక్క జాగా బడికి అమ్మేశారు — పెరడు శాకటు పెట్టారు. అన్నీ చెల్లిపోయాయి. కావిడపెట్టె, బోని పెట్టె అమ్ముకున్నారు.

ఈ మధ్యలో ప్రభుత్వంవారు వేద పండితులకిచ్చే భృతి నూటయాభై రూపాయలు మాత్రం జీవితాన్ని గడపడానికి ఆదుకుంటున్నాయి.

శాస్త్రిగారికి ముగ్గురు కొడుకులు-ఇదరు కుమార్తెలు సంతానం. అందరికన్నా ముందు పుట్టిన అమ్మాయికి పెళ్ళిచేశారు యధాశాస్త్రీయంగా — ఆమె భర్త కూడా పురోహితంలోనే బ్రతుకుతూ, దగ్గరగా వున్న పల్లెటూళ్లో గడుపుతున్నాడు. ఆమె బ్రతుకు అంతంతగానే సాగుతోంది. పది మంది పిల్లల్తో. తిండి చాలక అవస్థ పడుతూ అప్పుడప్పుడు తండ్రి పద్దకు వచ్చి గోలపెట్టి ఏడుస్తుంది. శాస్త్రిగారు తలపంకించి ఊరుకోవడం తప్పితే ఏమీ చేయలేకపోయేవారు.

ఆయనకు ఒకచేత్తో పి. సంప్రదాయ కుటుంబంలో వున్న వాడికిచ్చేం. అంతే. మిగతా విషయాలెలావున్నా ఆయనకు కష్టం కలిగించేవి కావు—

తరువాత కొడుకు థర్డుఫారం వరకూ పట్నం వెళ్ళి చదువుకుని. మరి చదువు సాగక. మిలిటరీకి వెళ్ళిపోయాడు చెప్పకుండా పారిపోయాడు. శాస్త్రిగారికి మొదటి ఆఘాతమెంది వాడు మిలిటరీలో చేరడం. రెండోవాడు చదువు సంధ్యా లేకుండా ఇంట్లో కొన్నాళ్ళు గడిపాడు. శాస్త్రిగారి వేదాధ్యయనం వాడికి ఏమాత్రం ఒంట పట్టింది కాదు. ప్రక్కనున్న పట్నంలో నాటకం చూడ్డానికి వెళ్ళినవాడు —మరి తిరిగి రాలేదు. ఇప్పటికీ వాడు బ్రతికున్నాడో— చచ్చిపోయాడో వారికి తెలియదు. మూడో వాడు పట్నంలో కాఫీ హోటలుకి చేరు కున్నాడు.

శాస్త్రిగారిని ఎవరయినా పిల్లల సంగతి అడిగితే మౌనం వహించేవారు. గంభీరంగా ముఖం పెట్టి తప్పుకోడానికి ప్రయత్నించేవారు. తిండి లేక తనింట్లో చచ్చినా అతనికి బాధ లేదు. చదువుకోకపోయినా చింతలేదు. కాని-ఆచార. సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవరిసే వారికి సరి పడదు. వారి నిత్య కర్మలకు అనాచారం అడ్డు వస్తుంది. జాతి భ్రష్టత వారి వంశానికి కళంకం తెస్తుంది. వారి వైదికమతానికి అనాచారం అగ్నికన్నా వేగం దహిసుంది. [illegible]రానికీ. అనాచారానికీ — [illegible]ణ్యానికీ, [illegible]పానికీ—కులానికీ. మతానికీ [illegible]సిన బేరీ[illegible]లు. ఈ స్థితిలో కూతురి జాతి భ్రషత. వ[illegible]గ్ని మధ్యంలో ఆయనను సజీవ ద[illegible]నం చేస్తున్నట్లయింది.

* * *




"కర్కశంగా, గరుకుగాఉండే పళ్ళపొడులు మీ పళ్ళను, చిగుళ్ళను హానికలిగించవచ్చు..."

# కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి పళ్ళను కాపాడుకోండి.




కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని. పిప్పరమెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

TP.G.30TL



ఇవ్వండి! మీ కుటుంబానికొక చక్కని కానుక!

## టేప్ రికార్డర్లు

నాణ్యమైనది – ధర తక్కువ

## సోనో విజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ_2.

టేప్ రికార్డర్ల సేల్సు_సర్వీసులో అగ్రగాములు

## తెలుగు పుస్తకాలు

| | |
|---|---|
| శ్రీరామేశ్వర మజిలీ కథలు | రు. 15/- |
| గృహ వైద్యదీపిక 280 రోగాలకి | రు. 10/- |
| కొక్కోకము (కామశాస్త్రాలు) | రు. 10/- |
| అనుభవ వైద్యం అన్నిరోగాలకి | రు. 20/- |
| వర్తకమర్మాలు (చిన్న పరిశ్రమలు) | రు. 15/- |
| టైలరింగ్ బుక్ (బొమ్మలతో) | రు. 15/- |

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

**ఉషా బుక్ సెంటర్,**

గాంధీనగర్, తాడేపల్లి గూడెం-1 (A. P.)

## ఆరు గుళ్ళ ఆటోమేటిక్ ఇంగ్లీష్ మోడల్ పిస్టల్

లైసెన్సు అవసరంలేదు




దృఢమైన మెటల్‌తో ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో తయారుచేయబడింది. క్రూర మృగాలు మరియు దొంగల బారినుంచి మిమ్ము రక్షించును. మిరుమిట్లుగొలిపే మంట మరియు పెద్ద ధ్వని వెలువడుతుంది ధర రు. 66–50 బెల్టుతో ఒరిజినల్ లెదర్ కేను మరియు 200 గుళ్ళు ఉచితం అదనపు ప్రతి వంద గుళ్ళకు రు 5/– పోస్టేజి రు. 8-50 అదనం. ఆర్డరు నేడే పంపండి.

**VENUS SALES (AJ)**
Mahabir Ganj, Aligarh.

**డా॥ పి. వి. కె. రావ్, B. A.,**

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్టు



వివాహము వాయిదా వేయనవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

బి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700. 1010.

SUVARNA

శాస్త్రిగారి అమ్మాయి లలితకు కొన్ని సంబంధాలు వచ్చేయి. కాని ఆయనకు సరిపడక విడుచుకున్నారు.

వేదం చదువుకుని, స్మార్త పరిజ్ఞానమున్నా, అపరకర్మలు చేయించేవాడని వెంకటావధానిగారబ్బాయికి కూతుర్ని యివ్వలేకపోయారు. రామేశ్వర శర్మగారి కుమారుడికి చిన్న వయసులోనే భార్య పోయింది. కుర్రవాడు స్కూలు మేషరు పనిచేసుకు బ్రతుకుతున్నాడు. వాడికోద్దామంటే వాడు బేసిక్ ట్రైనింగ్ అయిన పాపాన. వాడికివ్వలేకపోయారు. ఏ చదువు లేకపోయినా- సదాచార సంపన్నత కల అబ్బాయికి యిద్దామని ప్రయత్నిస్తే, కట్నాలు యివ్వలేక అవి కాస్త తిరిగిపోయాయి. ఈమధ్యలో వచ్చిన ఓ సంబంధం అన్నివిధాలా శాస్త్రిగారికి నచ్చింది. ఆయన సంస్కృతం వేదం అభ్యాసంచేశారు నిష్ఠాపరులు. ఊరూరా పురాణాలు చెప్పి, జీవనం గడుపుతున్నారు. పండిత సత్కారాలు పొందారు. వారికి ప్రథమ కళత్రం పోయింది రెండవ భార్య రోగంతో మంచానపడింది. మళ్ళీ నలభై అయిదు సంవత్సరాల వయసులో-కర్మానుష్ఠానానికి అడ్డులేకుండా యీమెను పెండ్లాడదల్చుకున్నారు. సంబంధం ఉభయులకీ తృప్తి కలిగించింది. దురదృష్టవశాత్తు వారికి పక్షవాతం రావడం, నోరు పడిపోవడంవల్ల ఏడాది నుంచీ వాయిదా పడింది. వారు ఏమాత్రం కోలుకున్నా లలితనిచ్చి పెళ్ళి చేద్దామని శాస్త్రిగారి తపన–

లలిత చిన్నతనంనుంచీ ఆరోగ్యవంతురాలు. తెలని శరీరచ్ఛాయతో, పాలరాతి విగ్రహంలా ఉండేది. ఒకసారి చూస్తే మళ్ళీ తలెత్తి చూడాలనిపించే చక్కదనం ఆమెది. వయస్సుకి తగిన శరీరం. ఎత్తు కలిగి పుష్టిగా వుండేది. ఇల్లు పట్టేవరకూ ప్రక్కనున్న బడిలో చదువుకుంది. మధ్యలో అవధానిగారివద్ద కావ్యత్రయం, సంస్కృతం అభ్యాసం చేసింది ఒక్కసారి చెప్తే అర్థం చేసుకునే బుద్ధికుశలత, తెలివితేటలు–బాల్యంనుంచీ ఆమెలో వుండేవి. అగ్రహారంలో తండ్రి చాటున అమాయకంగా పెరిగింది. ఇల్లు పటి పదేళ్ళయినా సంబంధాలు కుదరక గాబులో చెట్టులా పెరిగిపోయింది. ఎవరయినా సినిమాగురించో, సర్కసుగురించో చెబితే ఒళ్ళంతా చెవులు చేసుకుని వినేది. ఆ ఊళ్ళో వారి కుటుంబాలలో పెళ్ళిళ్ళు జరిగితే చూసి తన జీవితానికి ఆశలవలయం చుట్టుకొనేది. వసంతాలు గడిచినా, ఋతువులు మారినా ఈ కొమ్మకు ఆ ఇంట్లో ఫలించే అవకాశం లేకుండాపోయింది.

ఈ మధ్యలో వచ్చిన కొత్త మాష్టారి రాక అగ్రహారంలో విశేషమే. ఆయన బడిలో ప్రవేశించిన నాడు, వాళ్ళలో అదో చర్చనీయాంశంగా మెరిసి, సమసిపోయింది. కారణం - వారితో మాట్లాడవలసిన అగత్యంగాని, అవసరంగాని లేకపోవడమే వచ్చిన వాడు ఆ వూరి బ్రాహ్మణుల అబ్బాయి స్థానంలో వచ్చి చేరడం వల, యీ మాత్రం మాటైనా బయటకు వచ్చింది. బడిలో చేరిన నాటినుంచీ, బ్రాహ్మణవీధి ముఖం చూసి ఎరగడాయన - తన పని చేసుకోడం, వండుకు తిని, పుస్తకాలు చదువుకుంటూ తన వాకిట్లో గడపడం - ఇదే అతని దినచర్య.

ఓ రోజు శాస్త్రిగారు పెన్షన్ నిమిత్తం పట్నం వెళ్ళడం జరిగింది ఆ వేళ— ఉదయం నుంచీ కుండపోతగా ఒకటే వర్షం

శాస్త్రిగారి భార్యకు, రెండు రోజుల నుంచి జ్వరమొస్తున్నా, ఆవేళ మరీ తీవ్రంగా మారింది.

"లంఖణం పరమౌషధం" అంటూ శాస్త్రిగారు వెళ్ళిపోయారు ఉదయాన్నే. ఇంట్లో వున్నా నిజానికి ఆయన చేసేదని అంతకుమించి ఏమీలేదు. ఆ వూరి దగ్గర్లో హెల్తు సెంటరున్నా, వాళ్ళ మందువల్ల శాస్త్రిగారికి అనాచారం వచ్చేస్తుంది. ఎవరో తెచ్చిన నీళ్ళలోనే మందు కలిపియిస్తే— వారికి రోగం నయమయినా, ఆచారానికి సరిపడదు జ్వరం దానంతటదే తగ్గిపోవాలి. లేదా ఆయువు తీరిందని వారి నమ్మకం. జ్వరానికి పెద్ద పట్టింపు లేకుండానే వెళ్ళిపోయారాయన

మధ్యాహ్నానికి ఆవిడ జ్వరం మరీ ఎక్కువయింది.

పిలిస్తే పలికే శక్తి కూడా కోల్పోయింది.

లలితకు భయం. ఆతృత ఎక్కువైనాయి. ఎవరితో చెప్పలేక - కన్నీళ్ళతో తల్లి మంచం దగ్గర కూలబడింది.

వర్షం వల్ల బడికి సెలవు యివ్వడాన్న, సోదెమ్మ మనమరాలు వర్షంలో తడుస్తూ శాస్త్రిగారి యింటి ముందు వచ్చి ఆగిపోయింది ఏడుసున్న లలితతో "మాష్టారి దగ్గర కెళ్దామా" అనడిగింది.

"మాషారం చేసారే" అంది లలిత నిర్లిప్తంగా.

"ఆయన దగ్గర డబ్బాలో మందులున్నాయి అక్కా."

"అలాగా! అయితే నువ్వెళ్ళి ఆయన్నడిగి తెస్తావూ!" అంది. ఏదో తెలియని విద్యుత్తు ఆమెలో ప్రసరించిందా మాటతో.

తల్లి జ్వరం తగ్గితేచాలు! అదే ఆమె ఆశ.

"నేను అమ్మ దగ్గరుంటా. నువెళ్ళి ఆయన్ని పిల్చుకురా ... అమ్మను చూసి మందిస్తారక్కా" అంది కళ్ళు పెద్దవి చేస్తూ.

సందేహంలో పడింది లలిత.

ముఖ పరిచయం లేని కొత్త మనిషి దగ్గరకెలా పోవడం? వెళ్ళినా ఆయన తనమాట మన్నిస్తారో, మన్నించరో. ఒక వేళ ఆయన యిక్కడకి వచ్చినా, నాన్న గారికి తెలిస్తే .... జ్వరంనుంచి బయట పడినా, ఆయన కోపంనుంచి బ్రతకొద్దూ? ఆలోచించుకుని నిట్టూర్చింది లలిత

"అక్కా, ఆయన చాలా మంచివారక్కా. అమ్మ ఇలా ఉందంటే చూసి, మందిస్తారక్కా- ఎవరిమీదా కోపం పడరక్కా" అంది తన మాటల్లో నమ్మకం కలిగిస్తూ.

తెలివిలేకుండా పడివున్న తల్లి, తల ప్రక్కకి తిప్పి ఎక్కిళ్ళు వచ్చినటు పక్క లెగరేస్తోంది.

అమ్మను చూసిన లలితకు కాళ్ళాడలేదు. పెరటిలోంచి పరుగెత్తి, మాష్టారి గుమ్మంలో వర్షంలో నిలబడింది.

ఆత్రంతో భుజంపై తువ్వాలేసుకుని, "ఏం లలితా! యిలా వచ్చేవు?" అడిగా రాయన.

నివ్వెరపోయింది లలిత.

తన పేరు ఆయనకెలా తెలుసు?

ఎంత చనువుగా పలకరించారాయన.

సిగ్గు, భయం, ఆందోళన లలితను ఆలోచించనీయలేదు

"మా అమ్మగారికి ప్రమాదంగా వుందండీ- జ్వరం ఎక్కువైంది" అంది వణుకుతూ.

మేష్టారు మరి ఆలోచించలేదు ఉన్న పళాన గదిలోనుంచి ఒక పెట్టె చేత్తో పట్టుకుని, వర్షంలో తడుస్తూ పెరటిదారిన వచ్చి తల్లిని చూశారు.

ఎటు చూసినా నీళ్ళబొట్లు మంచంమీద పడుతున్నాయి. పలిపిరి తగుల్తోంది. కుక్కి మంచంలో, చింకి గుడ్డలో, స్పృహ లేకుండా పడివుంది. అట్టే వర్షపుబొట్లు లేని స్థలంలోకి త్రిప్పారు. తన పెట్టెలో నుంచి కొన్ని మాత్రలు, కాప్సూల్స్ తీసి లలితకిచ్చి, ప్రతి అరగంటకీ వేయమన్నారు. పరిస్థితి ఎలావున్నదీ తనకి తెలియచేయమన్నారు. ఆవిడకి ప్రాణ భయం లేదని, గాలి, రొజ్జ, వాతావరణం మార్పిడివల్లా జ్వరం యెక్కువయిందని, మరేం ఫరవాలేదని లలితకి ధైర్యం చెప్పి, పెరటిదారిన వెళ్ళిపోయేరాయన.

మాత్రలు వేసిన గంట గంటకీ కొంచెం మార్పు కనిపించి తల్లి ప్రాణంతోపాటు తన ప్రాణం కూడా కుదుటపడింది. మర్నాడు ఇంటికొచ్చిన తండ్రికి ఈ విషయం తెలియనివ్వకుండా తప్పుకుంది లలిత.

ఇలా జరిగిన మాష్టారి పరిచయం లలితలో క్రొత్త మార్పు తెచ్చింది.

ఆయన కలుపుగోరుతనం, సమయానికి ఆదుకునే మంచితనం ఆమెలో కొత్త భావాలను రేకెత్తించాయి. దగ్గరగా ముఖాముఖీ మాట్లాడుకునే పరిచయం ఉత్తరాల వరకూ వెళ్ళింది. పత్రికలు, కథల పుస్తకాలు- నవలల పఠనం ద్వారా అతనికి సన్నిహితురాలైంది లలిత. అతని సాన్నిధ్యంలో అగ్నివద్ద ఆజ్యంలా కరిగిపోయిందతని మంచితనానికి.

లలిత ద్వారా తెలుసుకున్న శాస్త్రిగారి కుటుంబ పరిస్థితి, మాష్టారి బుర్రలో పదునైన ఆలోచనను కలిగించింది. లలితను ఏ మూడో పెళ్ళివాడికో, ఛాందసునికో కట్టబెట్టేందుకు సిద్ధపడిన శాస్త్రిగారి మనస్తత్వానికి అతని హృదయం ఎదురు తిరిగింది. లలితతో సంప్రదించాడు. ఆమెలో



## దరఖాస్తులు కోరబడుచున్నవి

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే రిజిస్టరు చేయబడినది.)

ఉద్యోగములు : 1. ఫీల్డ్‌మెన్ 2. ఫీల్డ్ అసిస్టెంట్ 3. సబ్ అసిస్టెంట్. 4 ఫీల్డ్‌మేస్త్రీ. 5. క్రాప్ టీచర్సు 6. టీకీపింగుమేస్త్రీ జీతము : రు. 480 to రు. 750లు వరకు అర్హతలు : 7th Pass S S C. Inter. Degree పై విద్యార్హతలు కలవారికి అగ్రికల్చర్ కోర్సులో రెగ్యులర్/పోస్టల్ ద్వారా శిక్షణ ఇచ్చి June/July నెలలో జరుగు ప్రభుత్వ పరీక్షలందు ఉత్తీర్ణులైనవారు పై ప్రభుత్వోద్యోగములలో నియమింపబడుటకు అర్హులు రెగ్యులర్ విద్యార్థులకు భోజనం, హాస్టలు వసతి కలదు.

దరఖాస్తుఫారము, పూర్తి వివరములకు 10 రోజులలోగా స్వంత చిరునామాగల 35 పైసల పోస్టు స్టాంపులు అతికించిన 10 × 4 సైజు కవరు పంపి పొందవచ్చును.

Principal
Sri Nagarjuna Agricultural Technical Training Institute,
CHILAKALURIPET, GUNTUR Dt 522616.






SPRINGFIELD AGENCIES (Regd.)
E-32 FATEH NAGAR NEW DELHI-110018

ఆర్డరు ఫారం — ఈరోజే పోస్టు చేయండి

AJP-7

**The Manager**
**Springfield Agencies (Regd.), New Delhi-110018**

*Dear Sir,*
*Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20/- per month instalment alongwith all the documents for possession. As per your instalment system, I agree to pay the instalments regularly.*

NAME.............................. AGE.....YEARS
ADDRESS..............................
P O.................. PIN [ ] DIST..................
OCCUPATION.................. SIGN..................

FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER

Tel.


రేగిన ప్రభంజనానికి కొండలా అడ్డుపడ్డా అనిపించింది. ధైర్యం వహించి, ఇదరూ ఆ పూరొదిలి రిజిష్టరాఫీసుకు పోయి వివాహం చేసుకున్నారు. లలిత కానరాని క్షణంలోనే, పచ్చి కర్రల్లో పొగలా, చెదరిందా వార్త - అగ్రహారంలో.

లలితను తనతోపాటు తల్లిదగ్గరకు తీసుకెళ్ళారు మాస్టారు. ఆవిడ లలితని చూసి ప్రాణం పెట్టింది. కొడుకు చేసిన ధైర్యానికి ఆమె సంతోషపడింది లలితని ఆప్యాయంగా కౌగలించుకుని, ఏదో చెప్పలేని అనుభూతిని పొందింది.

లలితకు ఇదంతా ఆశ్చర్యంగా ఉంది. మాష్టారు తన ప్రవర్తనచూసి, తన కుటుంబ పరిస్థితినిచూసి, ఆదరించడం— తనకోచోటు యివ్వడం జరిగింది. ఇదంతా సంపూర్ణమైన తన సుముఖత వల్లనే జరిగింది. కాని, మాష్టారి తల్లి— రక్తసంబంధం కలినంత అభిమానం చూపడం, మెచ్చుకోవడం- చెప్పలేని అనుభూతి నిచ్చిందామెకు.

ఆమె యిక్కడకు వచ్చిన నాలుగు దినాలలో తనయింటిని తల్చుకుంటే చైతన్యం తప్పిపోయేది. అక్కడకీ, యిక్కడకీ ఎంతో భేదం కనిపించేది.

కాని, అగ్నిహోత్రంలాంటి తండ్రిని, జీవనదిలాంటి తల్లిని తల్చుకుని తనను గురించి వాళ్ళెలా తలుస్తున్నారో వూహించుకుని భయపడేది. ఆ అగ్రహారంలో ఆ మంట కొందరికి శీతలాన్ని పోగొట్టవచ్చు. కొంతమందికి వెలుగు నివ్వవచ్చు. కొందరిని భయపెట్టొచ్చు. కొందరికి ఏ కర్రన అగివుంటే అదే కాలుందిలే అని ధీమా పరచవచ్చు.

తండ్రికిమాత్రం కారుచిచ్చులా మారిపోతుంది. తానేం చేయగలదు! తల్లిని తల్చుకున్న లలితకు శరీరం చలబడి. కన్నీళ్ళు సెలయేరులా ప్రవహించేది.

లలిత వెళ్ళిపోయిన తర్వాత నాలుగు దినాలనుంచీ ఆ ఇంట్లో వంట లేదు ఎవరైనా తెచ్చి ఏదో పెడితే అతికష్టంమీద తినేవారు శాస్త్రిగారు. శాస్త్రిగారి భార్య మంచాన్నే పట్టేసింది ఏకంగా.

ఆ వేళ శాస్త్రిగారి పేర ఉత్తరం వచ్చింది.

నిరాసక్తంగా ఉత్తరం తెరిచి చదివేరు శాస్త్రిగారు.

"పూజ్యులైన నాన్నగార్కి—

లలిత నమస్కారములతో వ్రాయునది: నిష్కళంకమయిన మీ వంశానికి చిచ్చులా తయారైన దాన్నని మీరు భావిస్తే యీ దీనురాలిని మన్నించి యీ ఉత్తరం చదవండి....

నేను పుట్టి, పుట్టిన నాటినుంచీ మీ సంప్రదాయాభిమానాన్ని, వంశగౌరవాన్నీ ఎరుగుదును.

మీ ఆచార వ్యవహారాలకు, సంప్రదాయానికీ దూరంగా - నా కంటె ముందు అన్నయ్య ఇల్లు వదిలేడు. నాకు జ్ఞానం వచ్చిన తరువాత రెండో అన్నను ఎరగను మీ భావాలకు ఆచారాలకు పూర్తి వ్యతిరేకం మూడో అన్నయ్య అందరూ దూరమైనా, స్థిర చిత్తంతో, మీ పదవుల్ని మార్చుకోకుండా అగ్రహారంలో మరింత నాటుకుపోయారు. నా విషయంలో మీరు చేసే పెళ్ళి ప్రయత్నాలు - నా పెళ్ళికో నన్ను వదిలించుకోడానికో అర్థం కాలేదు.. మీ మనస్సుకు వ్యతిరేకంగా నడచిన నన్ను మన్నించండి అన్నా. మీరు మన్నించలేరు - కాని.... నా మనసు మిమ్మల్ని వేడుకోకుండా వుండలేదు.

నేనిలా గుమ్మం దాటడం తమకు, తమ సంప్రదాయానికీ విరుద్ధమని తెలుసు. కడుపునిండా తిండి, శరీరాన్నీ, అభిమానాన్ని మూయడాని గుడ్డా లేకుండా— మీ సంప్రదాయాలనే కటకటాల్లో ఎన్నాళ్ళున్నా, మీకు అడ్డుండదు మీ ఆచారాల సంకెళ్ళలో, జాతిగోడలలో, నుతమునే రాతిబండమీద జెలు ప్రహరీలావున్న ఆ అగ్రహారంలో - జీవితాన్ని సమాధి కట్టుకోలేక తెగించాను.

మా అమ్మవంటి పుణ్యాత్మురాలు, మీ సేవలో అంకితమైపోయింది. నాకన్నా ముందు ఆ గడప దాటినవాళ్ళు హాయిగా విశాల ప్రపంచంలో తృప్తిగా ఉన్నారనే నా నమ్మకం నా ఉనికివల్ల మీకు సుఖం వుండదు- వ్యధ తప్ప. నా మీద మీకెంత ఆగ్రహం కలిగినా, కనీసం నా కోసం ఓ కన్నీటి బొట్టు విడిచి, నిజాన్ని మనసులో మననం చేసుకోండో మాటు.

ఆ యిల్లే స్వర్గంగా, మిమ్మల్ని దైవంగా, మీ అడుగుజాడలో నడుస్తూ, తన పిల్లలు తనకి దూరమైనా లేమితో అలమటిస్తున్నా, ప్రపంచమంటే ఏమిటో తెలియని మా అమ్మవంటి పవిత్ర హృదయాల సహనం, మీ ఆశయాలకు, ఆచరణ యోగ్యాలుగా నిలిచేయి. చీకటిలో నుంచి వెలుగు చూడాలని కాంక్షించే ఈ అభాగినిపై జాలి చూపండి చాలు అమ్మకు నా వందనాలు.

చివరగా ఓ ముఖ్య విషయం చెప్పాలి నాన్నగారూ :

మీరు మాకు తెలియజేయకుండా దాచిన గొప్ప విషయం నా కిప్పుడే తెలిసింది.... భర్త ముఖం చూడకుండా ఇలుపట్టినా దే వైధవ్యం పొందిన మీ చెల్లెలు నాలాగే యిల్లువిడిచి వెళ్ళిందని విన్నాను. ఆమెకు మీరు నీళ్ళధారవిడిచి, మరచిపోయినా, ఆమె మీపై అభిమానం విడువలేదు- ఆమె నన్ను కన్నకూతురులా అభిమానంగా చూస్తోంది.... మీ చెల్లెలు సుందరమ్మ కొడుకే ఇప్పుడు మీ అలుడు.... వారి చల్లని నీడలో ఉన్న నేను- జీవితం అంతా ఇలాగే సుఖంగా గడిచిపోవాలని భగవంతుడ్ని వేడుకుంటున్నాను....

మన్నించగలరా నన్ను ? శలవ్.

—మీ లలిత"

ఉత్తరాన్ని చదివిన శాస్త్రిగారి కోపం పరాకాష్ఠ చేరుకుంది. ఆనాడు ఇంటికి చిచ్చుపెట్టిన తన చెల్లెలు సుందరమ్మ, ఇంకా తనకూతురి జీవితంలో అగ్ని రేపింది. దీనికూడా ఘటా[ర్ధం]జరిపి, తన జీవితంలో ఈ మచ్చ మాపుకోవాలి అని భావిస్తూ ఉత్తరం ముక్కలు ముక్కలు చేసి పారేశారు.

ఉత్తరం చదివి వినిపించకపోయినా, తన కుమారె నిర్ణయం మంచం మీదున్న శాస్త్రిగారి భార్యకు ఉపశమనాన్ని కలిగించింది. తన జీవితం ఎలాగడిచినా లలిత జీవితం బాగుంటే చాలు అనుకొని నిట్టూర్చింది.

లలితను తల్చుకున్న ఆమె కళ్ళవెంట రెండు కన్నీటి చుక్కలు జలజల మని రాలేయి

మీ కేశ సౌందర్యాభివృద్ధికి కొబ్బరినూనె కంటె అతి ఉత్తమమైనదేది?

# కేశవర్ధినిని

చేర్చిన కొబ్బరినూనె

OBM 6119/TG




ఔను! మీరు ప్రతి నిత్యమూ తలకు రాసుకుంటూన్న కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కేశవర్ధినిని కలపండి. తల చర్మానికి అంటేటట్టుగా తలకు రాసుకోండి. ఇదే అందంగా తల వెంట్రుకలు పెరగడానికి సాంప్రదాయిక రహస్యము- కేశవర్ధిని. వెంటనే ఒక బాటిల్ కేశవర్ధినిని కొని వాడండి.




కేశవర్ధిని ప్రోడక్ట్స్
మద్రాసు-600 087